ఘనం ఘటం



- వైభవంగా సామూహిక ఘట స్థాపన ఊరేగింపు
- ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు
- ఊరేగింపులో పాల్గొన్న 22 ప్రధాన ఆలయాలకు చెందిన ఘటాలు





మాతేశ్వరి మహంకాళి భరతమాత,
కోట మైసమ్మ ఆలయం అమ్మవారి ఘట స్థాపన ఊరేగింపులో..



సుల్తాన్‌షాహీ జగదాంబ ఆలయ అమ్మవారి ఘటం

చార్మినార్: ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం పాతబస్తీలో అమ్మవారి ఘట స్థాపన సామూహిక ఊరేగింపు వైభవంగా కొనసాగింది. సాయంత్రం ప్రారంభమైన ఈ ఊరేగింపు రాత్రి వరకు కొనసాగింది. నిజాం కాలం నుంచి ఇక్కడి అమ్మవారి ఆలయాల్లో పూజలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేసిన బోనంను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలోనే ఈసారి కూడా పాతబస్తీలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం పాతబస్తీ శాలిబండ కాశీ విశ్వనాథ ఆలయం నుంచి ప్రారంభమైన అమ్మవారి ఘట స్థాపన ఊరేగింపు కనుల పండువగా కొనసాగింది. దారిపొడవునా కళాకారుల నృత్యాలు.. పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పాతబస్తీలోని 22 ప్రధాన ఆలయాలకు చెందిన అమ్మవారి ఘటాలు ఈ ఊరేగింపులో పాల్గొన్నాయి. అమ్మవారి ఘటాల వెంట ఆయా ఆలయాల కమిటీ ప్రతినిధులున్నారు.

ఘటాలకు ప్రముఖుల స్వాగతం..

లాల్‌దర్వాజా మోడ్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై నుంచి ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్యతో పాటు రాజ్యసభ సభ్యుడు మందడి అనీల్‌కుమార్ యాదవ్, మాజీ చైర్మన్ రాకేష్ తివారి, ఉపాధ్యక్షుడు మధుసూదన్‌యాదవ్ తదితరులు అమ్మవారి ఘటాలకు స్వాగతం పలికారు. దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా, అదనపు డీసీపీ షేక్ జహంగీర్, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు బందోబస్తును నిర్వహించారు.



లాల్‌దర్వాజ అమ్మవారి ఘటానికి పూజలు చేస్తున్న అమర్‌నాథ్, రణధీర్, శ్రీకాంత్, ప్రభాకర్



ఉప్పుగూడ అమ్మవారి ఘటం ఊరేగింపులో ఆలయ కమిటీ చైర్మన్ జనగామ మధుసూదన్ గౌడ్



పటేల్‌నగర్‌లోని రేణుకాఎల్లమ్మ ఆలయం వద్ద..





అమ్మవారి ఘటానికి స్వాగతం పలుకుతున్న గాజుల అంజయ్య



రాజ్యసభ సభ్యుడు మందడి అనీల్‌కుమార్ యాదవ్, గాజుల అంజయ్య





ఘట స్థాపన ఊరేగింపులో తిరుపతి శ్రీనివాసరావు, నర్సింగ్‌రావు

మంత్రి పొన్నంకు ఆహ్వానం

చార్మినార్: బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఉప్పుగూడ మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ జనగామ సూదన్ గౌడ్ ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. తమ ఆహ్వానం మేరకు ఉత్సవాల్లో పాల్గొంటానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కీర్తి నరేందర్ ముదిరాజ్, సతీష్, ప్రదీప్, ఆనంద్ తదితరులున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి



డీసీపీ చంద్రమోహన్‌ను సత్కరిస్తున్న తూంకుంట అరుణ్‌కుమార్

అబిడ్స్: శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని సౌత్‌వెస్ట్‌జోన్ డీసీపీ చంద్రమోహన్ పేర్కొన్నారు. నూతన డీసీపీగా నియమితులైన చంద్రమోహన్‌ను రాష్ట్ర కురుమ యువజన సంఘం అధ్యక్షుడు తూంకుంట అరుణ్‌కుమార్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. డీసీపీ మాట్లాడుతూ..బోనాలకు అన్ని ప్రాంతాల్లో బందోబస్తు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అశ్వక్, శోభాపాండే, లక్ష్మణ్, జసరామ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి



కేశవరావును అభినందిస్తున్న మమతా గుప్తా, సంతోష్‌గుప్తా

అబిడ్స్: అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కొనసాగుతుందని గోషామహల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ మమతా గుప్తా, సంతోష్ గుప్తా పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజలు సస్యశామలంగా ఉంటారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.కేశవరావును వారు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అభివృద్ధి రూపంలో నెరవేరుస్తుందన్నారు.

మెట్టు సాయికుమార్‌కు సత్కారం



సాయికుమార్‌ను సత్కరిస్తున్న మురళీకృష్ణ

అబిడ్స్: తెలంగాణ ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, సికింద్రాబాద్ ఎంపీ కాంటెస్టెడ్ అభ్యర్థి మురళీకృష్ణ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు.

'బీజేపీ నాయకులే దీక్ష చేయడం విడ్డూరం'



గౌరి సతీష్

అఫ్జల్‌గంజ్: ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం నిరుద్యోగులను నట్టేట ముంచితే తిరిగి బీజేపీ నాయకులే దీక్ష చేయడం విడ్డూరంగా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం దేశంలో రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ ప్రభుత్వం పదేళ్లలో పదుల సంఖ్యలో ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ఆదివారం గౌరి సతీష్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నిరుద్యోగుల కోసం దీక్షకు కూర్చోవడం సిగ్గు చేటుగా ఉందన్నారు. 8 నెలల క్రితం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 31,500 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కలిపించిందన్నారు. వివిధ గ్రూప్‌ల పరీక్షలు కూడా నిర్వహిస్తున్న ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. మోదీ ప్రభుత్వం ముందుగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం.. 2 కోట్ల ఉద్యోగాలను నిరుద్యోగులకు ఇప్పించే బాధ్యత మంత్రి కిషన్‌రెడ్డిపైనే ఉందని గౌరి సతీష్ గుర్తుచేశారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



వేడుకల్లో ఎమ్మెల్యే రాజాసింగ్, బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్



నాట్య గురువులను సత్కరిస్తున్న నిర్వాహకులు

జియాగూడ: గురు పౌర్ణమి వేడుకలు పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. సిక్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో బేగంబజార్ నుంచి ప్రారంభమైన శోభాయాత్ర భాజా భజంత్రీలతో పురానాపూల్, ధూల్‌పేట్ ప్రాంతాల వరకు కొనసాగింది. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే రాజాసింగ్, గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్, సిక్వాల్ సమాజ్ ప్రతినిధులు విష్ణు, గోపాల్ తివారి, సురేష్ ఉపాధ్యాయ, వలభ్ ఉపధ్యాయ, చేతన్ తివారి, మీనాక్షి, బగ్గుప్రసాద్ పాల్గొన్నారు.

సంతోష్‌నగర్‌లో..

సంతోష్‌నగర్: సంతోష్‌నగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి శ్రీవారి శాంతి కల్యాణం, రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, అష్టోత్తర నామవళి గోవింద నామాలు పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు నల్లదీగల శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఆర్‌కే కళా ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

సుల్తాన్‌బజార్: ఆర్‌కే కళా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్ హాజరై గురువులను ఘనంగా సత్కరించారు. లయన్ డాక్టర్ రంజిత్ అభినందనల్, ఘర్షణ శ్రీనివాస్, బిక్కునాథ్ నాయక్, కృష్ణవేణి, భాస్కర్ గుప్తా పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష పుష్పార్చన



గౌలిపురా: బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని గౌలిపురాలోని మాతేశ్వరి మహంకాళి భరతమాత ఆలయంలో ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాడిచినపల్లి దుర్గేశ్ గౌడ్, పద్మ దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్మనీ కైలాష్ గంగపుత్ర, కె.జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎ.మధుసూదన్ గిరి, బి.వై.శ్రీకాంత్, ప్రకాశ్ రాజ్, జానకీరామ్, కె.నాగరాజు, డల్లు శివ, కె.శ్రీకాంత్, అభిలాష్ పాల్గొన్నారు.

బాబా గోవింద్‌దాస్ మఠంలో గోశాల ప్రారంభం



జియాగూడ: సేవా సంక్షేమ కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందుంటారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్‌గుప్తా మాడిశెట్టి, ప్రధాన కార్యదర్శి నాగార్జున అలెగందుల, కోశాధికారి ఉదయభాస్కర్ సరాబుల ఆధ్వర్యంలో రహీంపురాలోని బాబా గోవింద్‌దాస్ మఠంలో నూతనంగా గోశాల షెడ్డును నిర్మించగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ..గో సంరక్షణ అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాడిశెట్టి సదానందం గుప్తా, మాజీ అధ్యక్షుడు సుధాకర్ గుప్తా మ్యాడం, సంఘ సేవకులు మహానాథ్ మాణిక్ ప్రభు శర్మ, ప్రాజెక్టు చైర్మన్‌లు దేవేందర్ సముద్రాల, విష్ణునార్ల, ప్రాజెక్ట్ సలహాదారులు సతీష్ దొంతుల, వెంకటేష్ షేరి, కో ఆర్డినేటర్లు లక్ష్మణ్ దైత, రాహుల్ పద్మావార్ సందీప్ గుప్తా, సంతోష్ సముద్రాల, బాలవంశీ జిల్లా, రాజలింగం ఓరా, కార్తీక్ తాటి, పవన్ గజవాడ పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారికి తొలి బోనం



మహిళలకు చీరలను అందజేస్తున్న రాజేందర్

చాంద్రాయణగుట్ట: ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల్లో భాగంగా జంగమ్మెట్‌లోని నల్ల పోచమ్మ ఆలయంలో ఆదివారం తొలి బోనం సమర్పించారు. దేవాలయ నిర్వాహకులు, టీపీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వతాల రాజేందర్ ఆధ్వర్యంలో అమ్మవారికి భక్తులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సదా మణిశంకర్, సాయి ఉదయ్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

బోనాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

యాకుత్‌పురా: హరిబౌలీ జానన వ్యాయామశాల మాతేశ్వరీ పోచమ్మ, మహంకాళి ఆలయ ఆషాఢ మాసం వార్షిక బోనాల ఉత్సవాలను సోమవారం నుంచి ప్రారంభించనున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. బోనాల ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆదివారం ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు ఆవిష్కరించారు. కేడాల దినేష్, ప్రభునాథ్, ప్రకాష్, సుశీల్, మన్మోహన్, అజయ్, శ్రవణ్, రవీందర్ చారి, గోపాల్‌యాదవ్, అభినవ్, వేదసాయి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి



రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్ అలీ, కార్పొరేటర్ ముజఫర్ అలీ

శాలిబండ: శాలిబండ డివిజన్‌లోని ఆశా టాకీస్ వద్ద ప్రధాన రోడ్డు సమస్యపై ఈనెల 19న 'సాక్షి'లో ప్రచురితమైన 'తవ్వారు..వదిలేశారు..' అనే కథనానికి చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్ అలీ, శాలిబండ కార్పొరేటర్ ముజఫర్ అలీ స్పందించారు. ఆదివారం రోడ్డు దుస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఆదేశించారు.

కోట బోనాలు..జనాలే జనాలు

- భక్తిశ్రద్ధలతో గోల్కొండలో ఐదో బోనాలు
- భక్త జనసంద్రమైన కోట
- వీధుల్లో పోతరాజుల విన్యాసాలు



అమ్మవారిని దర్శించుకుంటున్న కాంగ్రెస్ నాయకుడు జీవన్‌సింగ్, ఆలయ ఈఓ.



గోల్కొండ మోహాల్ల గంజ్‌లో పోతరాజుల విన్యాసాలు,



సింహవాహిని అమ్మవారి ఆలయం వద్ద సాయిబాబాచారి తదితరులు

గోల్కొండ: పోతరాజుల విన్యాసాలతో గోల్కొండ కోట దద్దరిల్లింది. ఆదివారం గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారి ఐదవ బోనం పూజ వైభవంగా జరిగింది. మహిళల కోసం కోట మెయిన్ గేట్‌తో పాటు కోటపైకి వెళ్లే మార్గంలో మహిళా పోలీసులను నియమించారు. గోల్కొండ కోట చౌరస్తా, ఫతేదర్వాజా, మొహల్లా గంజ్ తదితర ప్రాంతాలలో పోతరాజుల విన్యాసాలు చూడడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఇదిలా ఉండగా ఈ రోజుఅమ్మవారి దర్శనానికి రంగారెడ్డి జిల్లా మెజిస్ట్రేట్ రోహిణి సైతం వచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్‌సింగ్ అమ్మవారిని దర్శించుకున్నారు.

స్థానిక బోనాలు..

గోల్కొండ ఎల్లమ్మ వారికి జరిగే తొమ్మిది పూజల్లో ఐదవ పూజకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఐదవ పూజకు స్థానిక బోనంతో పిలుస్తారు. గోల్కొండ, గోల్కొండ పరిసరాల వారు భారీ సంఖ్యలో ఐదవ బోనం పూజకు తరలివస్తారు. గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ సైదులు పోలీసు బందోబస్తు పర్యవేక్షించారు. మహంకాళి ఆలయంలో పూజారి బి.సురేష్‌చారి పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈ.శ్రీనివాసరాజు పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

సింహవాహిని అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ

పాతబస్తీలోని ప్రధాన అమ్మవార్ల ఆలయాలతో పాటు ఉజ్జయినీ అమ్మవార్లకు బోనాల సందర్భంగా ప్రతి ఏటా పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పిస్తున్నామని గోల్కొండ జగదాంబిక మహంకాళి వృత్తిపని వార్ల సంఘం అధ్యక్షుడు బి.సాయిబాబాచారి అన్నారు. గోల్కొండ ఎల్లమ్మ అమ్మవారి తరపున ఆదివారం పాతబస్తీలోని లాల్ దర్వాజ సింహ వాహిని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం, ఫలాలు సమర్పించారు. శివరాజ్, సోనూ, మహంకాళి ఆలయ పూజారి బి.సురేష్‌చారి తదితరులున్నారు.



పూజల్లో గోల్కొండ కోట పరిరక్షణ అధికారి నవీన్



పట్టువస్త్రాల సమర్పిస్తున్న చైర్మన్ కాంత అరవింద్

ఉజ్జయినీ అమ్మవారికి..

లంగర్‌హౌస్: అందరూ సుఖఃసంతోషాలతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్నామని గోల్కొండ జగదాంబిక బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేష్ కుమార్ అన్నారు. జగదాంబిక ఆలయం తరపున ఆయన ఆధ్వర్యంలో ఆదివారం ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కమిటీ సభ్యులు శ్రీకాంత్, రాకేష్, జగదీష్‌యాదవ్, కార్తీక్, నరేష్, శోభాపాండె, అనీల్‌యాదవ్ ఉన్నారు.